# ప్రశాంత వాతావరణంలో జీవించండి



**● రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

పదవీవిరమణ అనంతరం కుటుంబసభ్యులతో ప్రశాంత వాతావరణంలో జీవించాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాలల్లో పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన వారిని సీపీ ఘనంగా సన్మానించారు. అదనపు డీసీపీ టీవీ హనుమంతరావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం. సుగుణ, సబ్‌ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ షర్ఫుద్దీన్, డీ.రామకృష్ణ, మహమ్మద్ ఫైజుద్దీన్, పీ.సాగర్ రావు, ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, ఏఆర్ఎస్ఐ (భువనగిరి హెడ్ క్వార్టర్) మహమ్మద్ షంషీర్ ఖాన్‌లు పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లాడారు. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలలన్నారు. పెన్షన్‌తోపాటు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డీసీపీ ఎస్బీ జీ నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రవీందర్ రెడ్డి, చీఫ్ అకౌంట్ అధికారి అడ్మిన్ పుష్ప రాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. భద్రా రెడ్డి, కృష్ణారెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో జీవించండి



మన తెలంగాణ/సిటీ బ్యూరో : ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంత వాతావారణంలో జీవించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు అధికారులు ఏడుగురు ఉద్యోగ విరమణ చేశారు. నేరెడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి సుధీర్‌బాబు వారికి సన్మానం చేశారు. అడిషనల్ డిసిపి హనుమంతరావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎం సుగుణ, సబ్‌ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ షర్ఫుద్దీన్, రామకృష్ణ, మహమ్మద్ ఫైజుద్దీన్, వి. సాగర్ రావు, ఏఆర్ ఎస్సై హెడ్ క్వార్టర్ మహమ్మద్ షంషీర్ ఖాన్‌కు సిపి సుధీర్‌బాబు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి

- ఏడుగురు పోలీసు అధికారుల ఉద్యోగ విరమణ
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిసిపిలు ఇందిరా, జి నరసింహ రెడ్డి, శివ కుమార్, ఎసిపి రవీందర్ రెడ్డి, సిఐఓ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి హెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

**– సైబరాబాద్‌లో**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు పోలీసులు గురువారం ఉద్యోగ విరమణ చేశారు. వారికి సిపి అవినాష్ మహంతి సన్మానం చేశారు. మాదాపూర్ ఎస్‌ఓటి ఎడిసిపి శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌సిలు చంద్రశేఖర్ రెడ్డి, కొండల్ రావు ఉద్యోగ విరమణ చేశారు. కార్యక్రమంలో జాయింట్ సిపి గజారావు భూపాల్, డిసిపిలు ముత్యం రెడ్డి, సృజన, సంజీవ్, ఎడిసిపి షమీర్ తదితరులు పాల్గొన్నారు.

**– హైదరాబాద్‌లో**

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 28మంది పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ చేశారు. వీరిలో ఎసిపి వెంకటేశ్వర్ రావు, నలుగురు ఎస్సైలు, 21మంది ఏఎస్సైలు, ఇద్దరు హెచ్‌సిలు ఉన్నారు. వీరికి జాయింట్ కమిషనర్ అడ్మిన్ పరిమళ హనా నూతన్ ఘనంగా సత్కరించారు.

# పోలీసులు ఉన్నతంగా రాణిస్తారు: సీపీ



పదవీ విరమణ పొందినవారితో సుధీర్‌బాబు

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: సమాజానికి సేవ చేయాలనే దృక్పథం ఉన్న వారు పోలీసు వృత్తిలో ఉన్నతంగా రాణిస్తారని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్‌లో పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీసుల వృత్తి సవాళ్లతో కూడుకున్నదని.. ఇంతకాలం క్రమశిక్షణతో సేవలందించిన అధికారులను ప్రశంసించారు. విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యంగా, ప్రశాంతంగా గడపాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఏవో సుగుణ, పుష్పరాజ్, పోలీసు అధికారుల సంఘం నాయకుడు భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.